RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
PUBLISHED FROM VISAKHAPATNAM
₹ : 5
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
సంపుటి : 11 సంచిక : 11 2017 జనవరి16-31 పేజీలు : 8

Call : 9346960601
9866113513

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ, సంవత్సరం

CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
www.christavanaadu.weebly.com / www.christavanaadu.com / www.facebook.com / christavanaadu
christavanaadu@gmail.com / mail@christavanaadu.com / info@christavanaadu.com / christavanaadu1@yahoo.co.in

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో

వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!



నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :

ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222




ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు ★

**లో**కంలో శరీరానుసారంగా జీవించేవారిని వరపుత్రుడనదగునా?! అలా అన్నవారు అన్పించుకున్న వారు శాపాలను కొని తెచ్చుకున్నవారే. జాగ్రత్తసుమా!

'పరలోకానికి' సంబంధించిన సంగతులను గూర్చి 'నరలోకంలో' అనేక వివాదాలు పుడుతున్నాయి. పుడుతూనే ఉంటాయి. ఇది చరిత్ర చెప్పిన నిజం. అందుకు బైబిలే ఓ సాక్ష్యం.

వివాదాలను రూపుమాపాలంటే అందుక్కారణం కూలంకషంగా ఎరగాలి. సమస్యను సామరస్యంగా పరిష్కరించాలి. అదే దైవిక సంబంధమైనదైతే?! పరిష్కరించేందుకు దైవగ్రంథాన్ని దైవచిత్తానుసారంగా ఎరగాలి. అందులో దేవుని మనసుంది. ఆ మనసేంటో ఎరిగిన వారు మాత్రమే ఆయన్ను గూర్చి మిగతా వారికి తెలుపగలరు. దైవ గ్రంథమైన బైబిలు ఎరగాలంటే దేవుని ఆత్మ కలిగుండాలి. ఇందుకు బైబిలే స్వసాక్ష్యమిచ్చుకుంది. అదేదనగా....



తల్లి ప్రియాన్ని కోరుతుంది. ప్రియంగా మనల్ని చూస్తుంది. తండ్రి హితాన్ని కోరుతాడు. ఈ రెండూ కోరేవాడే దేవుడు.
-చినజీయర్



మనిషికి లేనిది :
హృదయపూర్వకంగా క్షమించమని అడగడం!
-భాస్కర రాజు
విశాఖపట్నం



భయపడేవాడు మొదలుపెట్టకూడదు. మొదలుపెట్టాక భయపడకూడదు
-వెంకటేష్
నమోవెంకటేశ చిత్రంలో

Raj 'n' Raj's Charitable Trust



## రాజ్ 'ఎన్' రాజ్స్

Regd.No. 297/2016

### ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

విశాఖపట్నం : శ్రీమతి వై.మంగమ్మ ఫౌండర్ & ఛైర్‌పర్సన్‌గా "రాజ్ 'ఎన్' రాజ్స్" ఛారిటబుల్ ట్రస్ట్ 2016 డిసెంబర్‌లో ప్రారంభమైంది. ఆకుల జయకుమారి, బోకం లక్ష్మి, వై.లీలా రవిరాజు, బోకం ధనుంజయ్ కుమార్ లు ట్రస్టీలుగా ఉన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో సేవలందించాలన్న ఆసక్తిని ట్రస్ట్ వారు కనబర్చారు. గత పదేండ్లగా సేవలందిస్తున్నా సేవలు మరింత విస్తరించేందుకు గతేడాదే సంస్థను రిజిస్టర్ చేసామని ట్రస్ట్‌వారు తెలిపారు. తమకు మొదట్నుంచి అనేకవిధాలుగా సహాయసహకారాలు అందిస్తున్న 'క్రైస్తవనాడు'కు ఈ సందర్భానా కృతజ్ఞతలు తెలిపారు ట్రస్ట్ వారు .

(మరిన్ని వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో)

## 'పర్ణశాలల పండుగ'

2017 ఫిబ్రవరి 9,10,11 మరియు 12 వ, తేదీలు

స్థలం
ఆనందపురం జం॥
విశాఖపట్నం.

దూర ప్రాంతాల వారికి ఉచిత భోజన, వసతి సదుపాయం కలదు.



ముఖ్య ప్రసంగీకులు
అపొ.యనమల ఐజక్ గారు
విశాఖ

## హైద్రాబాద్‌లో సేవకు స్థలం.. 30 ఎకరాలట!

◆ **దేవుని సేవ చేసేందుకు ఎకరాల స్థలం కావాలి.. సహాయం చేయండని విశ్వాసుల్ని నిర్లజ్జగా అడుక్కొంటున్న వైనం!**

◆ **ఇది కడు దౌర్భాగ్యం అంటున్నారు దేవుని వాక్యంలో పట్టున్నవారు!! అందుకే ఈ కాస్త వివరణ!!!**

**వి**శ్వాసులు అమాయకులైతే.. హైద్రాబాద్ అనేంటి.. ముంబై, ఢిల్లీ తుదకు అమెరికాలోకూడా కొంటారని ఈ విషయాల్ని విన్న వాక్యమెరిగినవారు చర్చించుకొంటున్నారు. అసలు సేవకు ఏవి అవసరం.. మరేవి అనవసరం అన్నదానిపై బ్రదర్ వైకెయార్ వివరణ ఇవ్వనున్నారు. తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ఆ యా విషయాలు లేఖనానుసారంగా చదవండి.. సత్యాసత్యాలను ఎరగండి. తద్వారా మోసగాళ్లెవరో.. సేవ పేరు చెప్పి ఆస్తులు పోగేసుకొంటున్నదెవరో తేటతెల్లంకాగలదు. మంత్ర తంత్ర గారడీ విద్యలతో విశ్వాసుల్ని బురిడీ కొట్టించేవారి బాగోతాలు మరింత విశదమవగలవు – వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.

## వాగ్దానాల్లో ముందంజ! నెరవేర్చుటలో వెనుకంజ?

### మీరిట్టి కోవలో ఉన్నారేమో? సరిచూచుకోండి... ఉంటే సరిచేసుకోండి!

క్రైస్తవులు వాగ్దానాలు చేసి ఎగవేసేవారిగా ఉండరాదంటోంది బైబిలు. జాగ్రత్త! దేవుని వాక్యానికి వ్యతిరేకులుగా ఉండొద్దు. వాగ్దానాలు చేసి నెరవేర్చుటలో వెనుకంజ వేసినవారు లేఖనాలకు వ్యతిరేకులై తమ బ్రతుకుల్లో పొందాల్సిన దేవుని ఆశీర్వాదాలను పోగొట్టుకున్నట్లే! అందువల్ల వాగ్దానాలు చేసేముందే ఆలోచించుకోండని కోరుతున్నాం.

## స్థలాలు / ఆస్తులు కూర్చుకొని 'పోవుటయే' దేవుని సేవా?!

**సొ**మ్ములు యేసువి. కట్టాల్సింది దేవుని సంఘాన్ని. ప్రకటించాల్సింది దేవుని రాజ్యసువార్తను. అందుకు సొమ్ము యేసు ఇస్తే.. దేవుని సేవకివ్వబడిన ఆ సొమ్ములతో అనేకులు కట్టుకుంటున్నవి వారికిష్టమైన నిర్మాణాలు. విస్తరింపజేసుకుంటున్నవి వారి పేరు ప్రఖ్యాతులు... ఆస్తులు. దేవుని సేవా ముసుగులో ప్రస్తుతమిదే అనేకచోట్ల జరుగుతున్నది. అందులో ప్రముఖ బోధకులనిపించుకుంటున్న వారూ ఉన్నారు. పాఠకులూ! మీరు నమ్మట్లేదా? మీరు ఆశ్చర్యపోయే విధంగా "దైవోద్దేశాలు – దుర్బోధక, దురాశాపరుల క్రియలు" శీర్షిక బైబిలు లేఖనాల వెలుగులో త్వరలో... చదవండి. అనేకులతో పంచుకోండి.. దేవుని ఉద్దేశ్యాలను మాత్రమే ఎరగండి. ఆచరించి మరనేకులచే ఆచరింపజేయండి. – బ్రదర్ వైకెయార్.

## భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!

- క్రైస్తవుడే కానివాడు బోధించేదేంటి?
- వాడి బోధలూ వాడికి తగ్గట్లే ఉంటాయి
- అవే వింటున్నవారి బతుకులూ తుదకు అలానే కాగలవు
- వాడేమి విత్తితే అవే మొలకెత్తుతాయి. ఆ పంటనే విన్నవారు కోయక తప్పదు
- "మీరేమి వినుచున్నారో చూచుకొనుడి" అని యేసు మనల్ని హెచ్చరించారు.

దైవానుకూలమైన బోధను తన జీవనంలో కనబర్చారు యేసు. ఆయన జీవించి చూపారు.. చెప్పారు. కాబట్టి ఆయనలా జీవించాలని ఆశకలిగి జీవిస్తూ బోధించేవారి బోధలే మనం వినాలి. ఆ బోధలే మనల్ని, మనద్వారా సమాజాన్నీ ప్రభావితం చేయగలవు.. చేస్తాయి! అందువల్ల బోధకుల బోధల్ని బట్టి మాత్రమే ఘనపరచక.. వారి బతుకుల్నీ పరీక్షిస్తుండాల్సిందే అంటున్నారు వాక్యాసక్తిపరులు.

మనం మాదిరిగా తీసుకుని అనుసరించాల్సింది యేసు జీవితాన్ని మాత్రమేగాని ఏ బోధకుడు / బోధకురాలి జీవితం కారాదంటూ హితవు పలుకుతున్నారెందరో! అలా హితవు పలికే వారిసంఖ్య రానురాను పెరుగుతోంది. అదో శుభపరిణామం. అందుకు దేవునికి స్తోత్రము.

– బ్రదర్ వైకెయార్

భార్యను పరిత్యజించుట నాకు అసహ్యామైన క్రియ... ★

3 చచ్చేవరకు సేవ! | నిత్యం విజయం సాధించాలంటే..?
4 అధ్యక్షుడు, సంఘపెద్ద, సంఘ నాయకులు ఇలా ఏ పేరేతైనేం... ఇలా ఉండరాదు
5 'క్రైస్తవనాడు' ఆధిక్యతల్లో కొన్ని...
5 ఆనందం ఎలా కనబడుతుంది? | క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!
6 దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం
7 ప్రేమ రాహిత్యము

2 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-31 జనవరి 2017

## క్రైస్ట్ సాల్వేషన్ మినిస్ట్రీస్

# క్రిస్మస్ ఆరాధన & నూతన సంవత్సర వేడుక




నూతన వస్త్రాలు అందజేస్తున్న డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్

**అడ్డురోడ్డు, విశాఖజిల్లా :** క్రైస్ట్ సాల్వేషన్ మినిస్ట్రీస్ అధినేత డా.డేవిడ్ కిరణ్ కుమార్ కుటుంబీకులతో కలసి క్రిస్మస్‌ను, నూతన సంవత్సర వేడుకల్ని జరిపారు. పరిసర ప్రాంత కాపర్లు, విశ్వాసులు పాల్గొన్నారు. నూతనంగా బాప్తిస్మాలు తీసుకున్నవారిని బట్టి దేవుని స్తుతించారు. విధవరాండ్రకు వస్త్రాలు పంపకం చేసారు. క్యాండిల్ సర్వీస్, స్కిట్లు నిర్వహించారు. ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేసారు. దివంగత క్రైస్తవ నాయకులు రెవ.బిజెవి ప్రసాద్ తనయునిగా సేవ ప్రారంభించినప్పుడు అందరికీ తెలిసిన డా.డేవిడ్ కిరణ్ కుమార్ తండ్రి చూపిన బాటలో వెళ్తూ సేవ చేస్తున్న విధానం కుటుంబీకులతోబాటు స్థానిక కాపర్లను సహతం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్న సాక్ష్యం పొందారు.

(మొదటి పేజీ తరువాయి)

**ఆత్మానుసారులు ఆత్మ విషయములను 'మనస్కరింతురు'. ★**

దేవుడు ఆత్మని బైబిలు చెబుతుంది. ఆయాత్మను గూర్చి ఎరగాలంటే శరీరానుసారమైన మనస్సుతో జీవిస్తూ ప్రయాసపడేవారికి సాధ్యం కానిదని చెప్పగలం. ప్రతివారిలోను ఆత్మ ఉందని, అది దేవుడు పెట్టిన దీపమని బైబిలు చదువుతున్నవారికి తెలుసు. ఆయాత్మనే 'ఆర్పకుడి' అని దేవుడు మనల్ని హెచ్చరించిన సంగతీ క్రైస్తవులు బైబిల్లో చదవక మానరు. అందువల్ల దేవుడు మనందరిలో ఉంచిన తన ఆత్మను ఆర్పుకోకుండా ప్రతిదినం వెలిగించుకుంటూ మన వెలుగు లోకాన ప్రకాశింపజేయాలి. ఇందుకు విరుద్ధంగా మీ జీవితాలున్నట్లైతే మీరు క్రైస్తవులు కారు. అట్టివారు కేవలం క్రైస్తవులన్పించుకుంటున్నవారు.

దైవాత్మ చెప్పు సంగతులను ఎరగాలంటే ఆయన మనలో దీపంగా పెట్టిన ఆయన ఆత్మను ఆరిపోకుండా వెలిగించుకోవాలి. ఆ బాధ్యత మనపైనే ఉందన్నది గమనార్హం. ఇలా బ్రతికేవారికే బైబిల్లోగల దేవుని మనస్సు అవగతమౌతుంది. వారే దేవుని ఉద్దేశ్యాలను లోకంలో అందరికీ వినిపిస్తూ కన్పడేట్లు ఆవిష్కరించగలరు. ఇందుకూ బైబిలే సాక్ష్యం.

**దేవుని ఆత్మ 'అన్నిటిని' దేవుని 'మర్మములను కూడ' పరిశోధించు చున్నాడు. ★**

చదివారుగా! దేవుని ఆత్మను ఆర్పుకోక వెలిగించుకుంటూ దినదినానికి తమ ప్రకాశాన్ని లోకాన ప్రసరింపజేసుకున్న వారికి బైబిల్లోగల దేవుని మనస్సు సుళువుగానే అర్థమౌతుంది. అట్టివారు దేవుని దేవునిగానే లోకానికి ప్రకటిస్తారు. దేవునితో ఎవర్నీ సమం చేసేందుకిష్టపడరు. చేయరు కూడా.

లోకంలో జీవించే కొద్దిపాటి జీవితానికే సుఖ భోగాలందించేందుకు ప్రయాసపడువారే ఇష్టారాజ్యంగా వ్రాస్తారు.. చెబుతారు. దేవుని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని లోకంలో శరీరానుసారంగా జీవించేవారితో సమానునిగా చేస్తారు. తద్వారా పొగిడించుకున్నవారూ, పొగడినవారూ శాపగ్రస్తులవుతున్నారు. ఎందుకంటే నా మహిమను మరి ఎవనికి ఇచ్చువాడనుకానని దేవుడే బైబిల్లో వ్రాయించారు. అలాగే 'ఇతను సమానుడని ఎవని నాతో సమానునిగా చేయుదరనీ' దేవుడు మనల్ని ప్రశ్నించిందీ చదువగలం. కాబట్టి జాగ్రత్త!

ఈ లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తే ఓ వరం. ఇది బైబిలు సంపూర్ణంగా ప్రకటించింది. అందుకెన్నో రుజువు లున్నాయి.. ఆధ్యాత్మికంగా భౌతికం గానూ. అందువల్ల డబ్బుకోసమో, మరింకదేనికోసమో ఎట్టి ప్రలోభాలకు క్రైస్తవులు గురియై ఎవరిని గూర్చి దేవునికి సాటియైనవానిగా, వరపుత్రునిగా చెప్పరు.. వ్రాయరు.




'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చెబుతున్నదదే. 'మనకు కుమారుడను గ్రహించబడెనని' యెషయా గ్రంథంలో వ్రాసింది చదువుతున్నాం. ఆ కుమారుడే యేసుక్రీస్తని క్రొత్త నిబంధన గ్రంథము 'సంపూర్ణంగా' బయల్పరచింది. సర్వలోకులకు తండ్రియైన దేవుడు ఆ కుమారున్నే ఏర్పరచుకొన్నానని చెప్పిన దేవుని మాటను మొదటే ఈ ఆర్టికల్లో మీరు చదివారు. ఇంతగా బైబిల్లో దేవుని మనసు ఆవిష్కారమౌతున్నా అనేకులు గ్రహింపకున్నారెందుకో ఆలోచించాలి. ఒకడు అదిగో యేసుహస్తం దిగొచ్చుట చూస్తున్నానంటాడు. మరొకామె పిచ్చిపిచ్చి పదాలు వల్లెవేస్తూంటుంది. మరొకడు రాత్రే హస్తం ముట్టిందంటాడు. మరో పిచ్చోడు ఇంకాస్త ముందుకెళ్లి పరలోకానికి ప్రభువే తీసుకెళ్లాడంటాడు. నరకాన్నీ చూసానంటాడు. ప్రభువూ నేనూ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడే మాట్లాడుకొంటామన్నవారూ ఎక్కువే. ప్రభువు చెబితేనే ఇవన్నీ చేస్తున్నానంటాడు ఒకడు. ఈ రాత్రే మరో మార్మాన్ని ప్రభువు వచ్చి చెప్పాడంటాడొక మూర్ఖుడు. క్రొత్త క్రొత్త విషయాలు, ఈ లోకసంబంధ స్థిరచరాస్తుల విషయాలు, కాలేజీల విషయాలు ప్రభువే మాతో చెప్పాడంటూ వాటిని కూర్చుకొంటూ, పోగేసుకుంటూ 'పోతున్నా'రెందరో! ఇవన్నీ దైవసంబంధాలు కావని అందరూ ఎంత వేగంగా ఎరిగితే అంత మంచిది. దేవుని ఆత్మ దేవుని సంగతులే చెబుతుంది. దేవుని కార్యాలను బయల్పరస్తుంది. అవి మానవులకందనివి. బైబిలు అట్టి సాక్ష్యాన్నే ఇచ్చింది. పైన చెప్పుకున్నట్లు లోకసంబంధమైన వాటిని గూర్చి దైవాత్మ చెప్పదు, బయల్పరచదు. లోకసంబంధ చరస్థిరాస్థులు మనకంటే ఇతరులకెన్నో ఉన్నాయి. వాటిని వారు మనకంటే ఎక్కువే పొందారు. కాలేజీలున్నాయి. వాటిని నిర్విఘ్నంగా నడుపుతూనే ఉన్నారు.

మనుషులు సుళువుగా చేస్తున్న వాటినే దేవుని ఆత్మ బయల్పరుస్తూ చేయుటకు సహకరింస్తుందా? ఆలోచించాలి. అవి నడుపుటకు, పొందుటకేనా దేవుని ఆత్మ! ఇది చాలా విడ్డూరం.. కాదు కాదు ఘోరం. భౌతికావసరాలకు దైవాత్మ సహాయం కోరేవారు దేవుని మనసెరుగనివారే. ఇతరులకు వారికి తేడాయేలేదు. దేవుని కార్యాలు బలమైనవి.. ఘనమైనవి. అవి మనలో చేసి లోకానికి చూపుతారు దేవుడు. తద్వారా తన్ను తాను మహిమ పరచుకోవాలనుకుంటారు. అందుకే యేసు పలికిన మాట మీకోసారి గుర్తుచేస్తున్నా... మనుష్యులకు 'అసాధ్యమైనది' 'దేవునికి సాధ్యం'. దేవుడు మనయెడల కలిగున్నదాన్ని మాత్రమే మనజీవితాల్లో నెరవేరేట్లు కోరాలి. అవి అనాపాయమైనవి అజరామరమైనవని గుర్తించండి. సామాన్యంగా అన్పించేవి, ఇతరులిప్పటికే చేస్తున్నవి, చేయ సంకల్పించినవే మీరూ చేయాలన్న ఉత్సుకత చూపకండి. చూపితే దేవుని కార్యాలు మీ జీవితాల్లో చూడలేరు. దేవుడు ఎవరికీ కన్పడరంటే మనలో చాలా మందికి పట్టరాని కోపమొస్తుంది. ఎందుకంటే అట్టి బోధల్తో కాలం వెల్లబుచ్చేసారిప్పటికే. ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు' అని మొదట్లోనే యేసుక్రీస్తుని గూర్చి చదివారుగా..! అప్పుడే దేవుడు మరోమాట కూడా అన్నారు. అదీ చదవండి. వఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి వచ్చెను.

ఇప్పుడాలోచించి చెప్పండి. తండ్రియైన దేవుడు తన ప్రియకుమారుడైన యేసు మాటను వినమంటున్నారా?' లేక కనబడుతూ చెబుతాడంటున్నారా? దేవుడు వ్రాయించిన మాటలే మనం చదవాలి. వాటిద్వారా దైవచిత్తాన్ని ఎరగాలి. లోకానికి ప్రకటించాలి. బైబిల్లో అనేక చోట్ల వినమనే ఉంది. యేసుకూడా చదవలేదా అనే ప్రశ్నించారు. ఆయనే ఇప్పటివరకు కనబడి అందరికీ చెప్పేదుంటే ఇక బైబిలెందుకు? వృథాయేగా? కొన్నివందల సంవత్సరాలు దేవుడు 'దీర్ఘశాంతముతో' వేచియుండి లేఖనాలను వ్రాయించి భద్రపరచి ఉంచుట వెర్రితనమేగా? దేవుడు ప్రతిరోజూ ప్రతివానికి కన్పడి చెప్పగల సమర్థుడేగా! అలా కన్పడి చెప్పేబదులు బైబిలెందుకు వ్రాయించారు? ఆలోచించాలి. ఈ రోజు ఎవరికైనా ఎద్దైనా క్రొత్త విషయం చెప్పారంటే బైబిల్లో దాన్ని వ్రాయించుట దేవుడు మరచారనేగా అర్థం. మతిమరపువాడు దేవుడెట్లవగలడు? ఆలోచించాలి. కాబట్టి తప్పుడు రాతల్తో, బోధల్తో దేవుని మనతో సమానునిగా చేయకండి.


**అందుకు యేసు నీవు దేవుని వరమును – నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు.★**

పై వాక్యంద్వారా స్వసాక్ష్యమిచ్చుకున్న మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని వరము. ఆ వరమే మన పాలిట రక్షణకు కారణమైంది. ఇది దేవుని వలన మనకు దయచేయబడిన 'ఉచిత కృప'. ఇది బైబిలు లోకానికి వెల్లడిచేసిన 'సత్యము'. దాన్నెరుగుట మనందరికీ అవశ్యం. ఎరిగినదాన్ని ఇతరులకు తెల్పుటే దేవుని పనిచేయుట. ఆ పని మన బ్రతుకుల్లో శక్తిలోపం లేకుండా చేయాలి. మన నుంచి దేవుడు కోరేదదే. మనం దేవుని చిత్తానుసారం ఈ లోకాన జీవించేందుకే ప్రయత్నించాలి. దేవుడే సహాయకులై నడుపుతారు. అప్పుడు పౌలువలే మనం ఇలా అనగలం..

**చెప్పశక్యము కాని 'ఆయనవరమును' గూర్చి 'దేవునికిస్తోత్రము!' ★**


దేవుని వరమైన యేసుక్రీస్తే దైవ పుత్రునిగా లోకానికి వచ్చి 'శకపురుషుడై' తనయందు అనగా క్రీస్తుశకంలో లోకాన్ని పాలిస్తున్న 'దేవుని వరపుత్రుడే' మన ప్రభువైన యేసుక్రీస్తు.

**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు.**



**కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





# చచ్చేవరకు సేవ!

లోకంలో ప్రతివారు తాము చచ్చేవరకు సేవ చేయాల్సిందే. ఆ సేవ వారి కుటుంబీకుల్ని ప్రభావితం చేయాల్సిందే. లేకుంటే పుట్టుకకు అర్థం లేదంటారు ఆధ్యాత్మికులు, విజ్ఞులు. మనం చేసే సేవ ఇతరులకు మాదిరి చూపాలి. ఎంతో చేస్తేనే సేవ కాదు, ఉన్నంతలో చేసేదీ సేవేనని గుర్తించి సేవ చేస్తూనే ఉండాలి. అట్టివారెక్కువున్న దేశాలే అభివృద్ధికి నోచుకుంటుయి. ఉన్నత శిఖరాలనధిరోహిస్తాయి. అలాంటి వారే చిరకాలం గుర్తుంటారు. మహాత్ములౌతారు, మహోన్నతులుగా గుర్తించబడతారు. అంతగా వారికి గుర్తింపు వచ్చిందంటే అందుక్కారణం- వారు చచ్చే వరకు తమ తోటి వారి కొరకు సేవలందించారు. ప్రపంచ చరిత్రలో అట్టివారెందరో కన్పడతారు. ఎంతసేపూ వారినే తలంచుకొనుట కంటే వారిని బట్టి పురిగొల్పబడి మనమూ సేవ చేయుట మంచిది. గుర్తింపు కోసం సేవ చేసేవారూ లేకపోలేదు. అయితే చేసిందానికి తగిన గుర్తింపు ఎప్పటికైనా రాక మానదు. మన తర్వాతి తరాల్లో దాని గురించి చర్చలు జరగక మానవు. ఆ చర్చలు దారి తప్పుతున్న కొందర్నైనా మార్చక మానవు. మన ముందు తరాల్లో అనేకులు అదే చేసారు. మనం దానికి కొనసాగింపునివ్వాలి. అది తరతరాలుగా అప్రతిహతంగా సాగాలి. అట్టి సేవను చచ్చేవరకు చేసి చూపిన యేసుక్రీస్తు మనకు మాదిరి. ఆయన వల్ల ప్రభావితమైన ఆయన శిష్యులు, వారి వల్ల మన ముందుతరం, మనతరం వారు అట్టి సేవకు సాక్షులుగా ఉన్నారు. మన తర్వాతి తరాలూ ఉండేట్లు పునాది మనం వేయాల్సిందే. ఆ పునాదిపై భావి తరాలు కట్టబడాలి. అపుడే మనం క్రీస్తు అనే ఒకే ఒక గురువుకు నిజమైన శిష్యులమవగలం! ఏమంటారు?

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



# నిత్యం విజయం సాధించాలంటే..?

దేవుడు చేసిన ఈ సృష్టిలో మనిషి అతి ప్రాముఖ్యమైనవాడు. పరిమాణంలో మనిషికన్నా గొప్పవి ఈ భూమ్మీదున్నా వాటిని మనిషే శాసిస్తున్నాడు. మనిషే ఓ అద్భుతం. తనకు అనుగుణంగా లోకాన్ని, లోకంలో ఉన్న ప్రతీ వస్తువును మార్చుకొనే మేదస్సు మనిషికే సొంతం. దేనికైనా ఎదురెళ్ళే ధైర్యం మనిషి నైజం. జరగదు అనే పనిని ఏనాటికైనా జరిగించి చూపించే నేర్పరి కూడా మనిషే. ఇలా అనేక రకాలుగా ఇంకా ఇంకా వర్ణించుకుంటూ వెళ్లేకంటే.. 'దేవునికి ప్రతిరూపమే మనిషి' అని చెప్పుటే సుళువు. ఎందుకంటే దేవుని వర్ణింపనెంత అశక్యమో మనిషిని గూర్చి వర్ణించడం కూడా అంత అశక్యమే! మనిషి జీవనంలో రోజుకో మార్పు, క్రొత్త క్రొత్త ప్రయోగాలు, అభివృద్ధికి పరుగులు అలా అలా నిత్యనూతనత్వంవైపు మనిషి పయనం సాగుతూనే ఉంటుంది. అందుకు నాందిగా ప్రతిక్షణం మనిషిలో అనేక ఆలోచనలు రూపుదిద్దుకుంటూనే ఉంటాయి. మనిషి ఎవరో మనిషికున్న శక్తేంటో ఎరిగిన దేవుడు బైబిలు ద్వారా మనిషికి సరైన నిర్వచనం ఇచ్చారు. అందుకు సాక్ష్యంగా 'మనిషి దేవునికి ప్రతిరూపం' అని బైబిల్లో చూడగలం. దాన్ని కాదనగల ఆస్తికులెవరూ లేరు. మనిషి భూమి ఉపరితల, అంతర్భాగాల్లోనే గాక అంతరిక్షంలో ఉన్న వాటిపై మాత్రమే ప్రయోగాలు చెయ్యగలడు. మనిషి విజ్ఞానానికి పరిమితం ఉందని తెలుసు. మనిషి చేసే ప్రయోగాలకు ఆధారమైన ఈ సృష్టిని సృజించినవారు దేవుడు. గనుక మనిషి ఎంత ప్రసిద్ధి చెందినా అది దేవుని వలనేనన్నది మర్చిపోకూడదు. గాని అనేకమంది నేడు దేవునిని ప్రక్కన బెట్టి మనిషే గొప్పవాడని చెప్పుట ఎంతో బాధాకరం. అందుకే మనిషి చేసిన ప్రయోగాల్లో కొన్నే విజయం సాధిస్తున్నాయి. మరికొన్ని అపజయం పొందుతున్నాయి. ఎందుకంటే మనిషి గర్వంలో మునిగిపోతున్నాడు, ఇక అన్ని విషయాల్లో విజయాలు వరిస్తే మనిషిని పట్టలేం. అందుకే దేవుడు అప్పుడప్పుడు ఫలితాలను తారుమారు చేస్తుంటారు. అపజయం నుంచి పాఠాలు నేర్చుకొని మరింత నేర్పరితనంతో జయం పొందాలన్నదే దేవుని కోరిక. అందుకే మనిషికీ అపజయాలు.

వఆహా, దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు.

ఎన్ని అపజయాలు వచ్చినా మనిషి ప్రయత్నం మాత్రం ఆపడు. ఎందుకంటే మనిషి దేవుని కుమారుడు కాబట్టి. దేవుని స్వాధీనంలో సృష్టి ఉన్నదని బైబిలు చెబుతుంది. అలాగే మనిషి కూడా తన స్వాధీనంలో భూమినే కాదుగాని సమస్త సృష్టిని ఉంచుకోవాలన్న ఆకాంక్ష కలిగినవాడిగా ఉన్నాడు. అదే ఓనాటికి మనిషి విజయ కారణం కాగలదు. విజయానికి సుళువైన మార్గం...

వముందుగా ఆయనకిచ్చి, ప్రతిఫలము పొందగలవాడెవడు?

చూచారుగా దేవునికి మందుగా ఇచ్చి ప్రతిఫలము పొందాలంటోంది బైబిల్. దాన్ని మనిషి మరిచిపోవుట ఆనవాయితీగా మారిపోయింది. అందుకే మనిషికి అపజయాలు ఎదురౌతున్నాయి. అందువల్ల మనం ఎప్పుడైనా ఏ పనైనా చేసినప్పుడు ముందుగా దేవునికి అప్పగించాలి. అప్పుడు ఆ పని సఫలమే గాని విఫలం కాదు. అలాగే ఆ పని సఫలం కాగానే దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఆ ఘనతను ఆయనకే ఆపాదించాలి. అలా మనం చేస్తే తద్వారా ఆయనే మనకు సరైన ఘనత మహిమను ఇస్తారన్నది బైబిల్లోగల దేవుని మనస్సెరిగినవారి హితబోధ.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

Living Word
Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota,
Chairman, LWT College.



LIVING WORD
Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus:

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL



## నూతన వధూవరులు

# నోబి, ఎస్తేర్

**పా**స్టర్ గండి సామ్యూల్‌జాన్ విశాఖపట్నం పోతినమల్లయ్యపాలెం లో గల బేతేల్ అసెంబ్లీ సంఘ కాపరి. వీరి మనుమడు నోబి వివాహాన్ని స్థానిక సంఘంలో ఘనంగా జరిపారు. ఇరువైపుల ఉన్న కుటుంబాలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. జీసస్ హీల్స్ మినిస్ట్రీస్, విశాఖపట్నం వ్యవస్థాపకులు డా.లూక్ వివాహకర్తగా వ్యవహరించి ఆద్యంతం ఓ క్రమంలో నడిపారు. 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ దంపతులు ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎడిటర్ దంపతులకు బాప్తిస్మమిచ్చింది పాస్టర్ గండి సామ్యూల్ జాన్ అన్న సంగతి పాఠకులకు తెలిసిందే.

## సవాళ్లు చేస్తున్న సాక్ష్యం లేనోళ్లు?!

**దే**వుని జ్ఞానంలేనోళ్లు, బుర్రకొచ్చింది బోధిస్తున్న, బోధించినోళ్లు, అనవసర చాలెంజ్‌లు చేస్తున్నారు! ఇది రాష్ట్రవ్యాప్తంగా వాక్యాసక్తిగల క్రైస్తవుల్లో చర్చలకు తావిస్తోంది. అట్టి వారికి బుద్ధిచెప్పాలి. వారి దుర్బోధల్ని ఖండించాలి. తగు వివరణయిచ్చి వారి నోళ్లు మూయించాలి. వారి అభిమానులను యేసు వైపు మళ్లించాలన్న కోరిక బహుబలంగా వాక్యాసక్తుల్లో ఉంది. అది 'క్రైస్తవనాడు' దృష్టికి వచ్చింది. ఇంతకు ముందూ ప్రచురించాం.. ఇకపై ప్రచురిస్తూనే ఉంటాం. అందు మీకేమైనా సందేహాలు, ప్రశ్నలు ఉత్పన్నమైతే వాటిని సవివరంగా వ్రాసి, 'క్రైస్తవనాడు' విశాఖ కార్యాలయానికి పంపగలరని కోరుతున్నాం. - ఎడిటర్

## ఇకపై యూట్యూబ్ లో...! దుర్బోధలపై బ్రదర్ వైకెయార్ 'సత్యా'గ్రహం!

బ్రదర్ వైకెయార్ సంచలనాత్మక రచనలు 'క్రైస్తవనాడు'లో పాఠకులకు సుపరిచితమే. మాబోటి అనేకుల కోరికపై బ్రదర్ వైకెయార్ సంచలనాత్మకమైన వివరణలను ఇకపై యూట్యూబ్‌లో చూడగలరు. ఆ యా వివరణలు సంభ్రమాశ్చర్యాలకులోనుగావించక మానవు. చూడండి.. దుర్బోధలను ఖండించండి.. సత్యాన్ని మాత్రమే నమ్మండి.. ఆచరించండి అని కోరుతున్నాం.

– వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు

## అధ్యక్షుడు, సంఘపెద్ద, సంఘ నాయకులు ఇలా ఏ పేరేతైనేం... ఇలా ఉండరాదు

- ❏ సంఘ సొమ్ములు దొంగలెక్కలతో, కమీషన్లతో దోచుకొనువారిగా
- ❏ ఇద్దరు ముగ్గురు పెళ్లాలు గలవారిగా
- ❏ మోసగాళ్లుగా, బైబిలు జ్ఞానమెరుగనివారుగా
- ❏ బైబిల్లో గల విషయాలెరుగని పిల్లలు గలవారిగా
- ❏ లోకస్థులు తమ బతుకులను ఎరుగకున్నా... కనీసం ఉంటున్న వీధిలోనైనా మంచి సాక్ష్యంలేకున్నవారిగా
- ❏ 'కుటుంబం' దేవునిలో సాక్షులుగా కనబడని విధంగా
- ❏ మా బతుకులు ఇలా బతుకుతున్నాం అని లోకానికి నిర్భయంగా చెప్పలేనివారిగా
- ❏ మన ప్రభువైన యేసుక్రీస్తు వారిని తమ పరిధిలోనున్న వారికైనా ప్రకటింపనివారుగా

పైకోవకు చెందినవారు ఎలా ఉండాలన్నదానిగూర్చి అనేక సంగతులు దేవుని వాక్యంలో చూడగలం. బైబిల్లో వాటిని చదివి గ్రహించి ఎరుగుటే ఆశీర్వాదం. దేవుని తీర్పు వాక్యాన్ని బట్టియే ఉంటుంది. తీర్పులోనికి అట్టివారు రాకూడదన్న కోరికే ఈ వివరణ. అందరూ దేవుని వాక్యంలో తమ బ్రతుకులను సరిచేసుకొని తీర్చిదిద్దుకోవాలన్నదే వాక్యప్రేమికుల ఆకాంక్ష. దాన్నే క్రైస్తవనాడు మరోసారి ఈ విధాన గుర్తుచేస్తోంది.

# ఆనందం ఎలా కనబడుతుంది?



బైబిలు చదివి గ్రహిస్తున్న వారికి ఆనందం హృదయంలో ఉంటుంది. అది బయటకు కనబడనిది. అదే మామూలుగా ఓ పుస్తకంలా చదువుతున్న వారికి ఆనందం గెంతుల రూపాన అందరికి కనబడుతుంది. గెంతులు వేయుటవల్ల ఇతరులయొద్ద చులకనైపోతాము.. తద్వారా దేవుని నామానికి అవమానం తెస్తాం. కాబట్టి మేలైనదాన్ని చేపట్టాలి.

**-రెవ.డి.ఎస్.ఎన్.రాజు**
**గాజువాక, విశాఖపట్నం**

# క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!

**❑ ప్రముఖరాజకీయ నాయకులతో ఫోటోలు ❑ మీ గురించే మా పోరాటాలు ❑ మా పోరాటకమిటీ మీ సంస్థలకు దన్నుగా ఉంటుంది. ❑ మీ స్థలాలు, చర్చిల గొడవలు మేం తీరుస్తాం. ❑ మాకు ఫలానా నాయకుడు లేక నాయకురాలు అండ.** మొదలగు అనేక రకాల భరోసాలిస్తూ అమాయకులను, అత్యాశగల క్రైస్తవులనూ దోచేస్తున్న దోపిడీదారులపై క్రైస్తవనాడు కథనాలు! రెండు తెలుగు రాష్ట్రాల్లోను ఇలాంటి దోపిడీదారులున్నట్లు సమాచారం. క్రైస్తవనాడు వారిపై దృష్టి సారించింది. వీలును బట్టి వివరించ సంకల్పించాం! చదివి అట్టివారి బారిన పడకండి. అనేకులను పడనివ్వకండి. మీరట్టి మోసగాళ్ళ బారిన పడరాదన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. అందుకే మా వివరణలు. అలాంటి దోపిడీదారులకు బైబిల్లో అసలు వాక్యావగాహనే ఉండదు. బైబిల్లో దేవుడు ఏం చెప్పారో వీరికి అసలు తెలియదు. అది వీరికి అక్కరే లేదు. వీరికి కావాల్సిందంతా ధన సంపాదనే. పేరుకే ఆ యా నాయకులకు ఆఫీసులు. అందు హంగామానే తప్ప మరేమీ ఉండదన్నది అనేకుల అనుమానం. ప్రతి వారి సందేహాలకు చెక్ పెట్టాలన్న 'క్రైస్తవనాడు'కు మీ వివరణలు ఇవ్వండి. ఇప్పటికే ఎవరైనా అలా మోసపోతే మాకు వెంటనే తెలియజేయండి. వాటిని ప్రచురించి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. రండి! 'క్రైస్తవనాడు' సంకల్పానికి చేయూత నివ్వండి. మోసగాళ్ల బారిన ఇకపై ఎవ్వరూ పడకుండేట్లు చూద్దాం. -ఎడిటర్

# 400 చరణాల సువార్తగీతంతో ఒకరోజు ఆరాధన

**జీ**వజలములు మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ షాలేమ్ ఇశ్రాయేల్ 400 చరణాలతో ఓ సువార్త గీతాన్ని వ్రాసారు. ఆ సువార్తగీతాన్ని జనవరి 4వ తేదీనాడు ఉదయం నుంచి రాత్రివరకు చర్చిలో పాడుతూ ఆనందించారు. స్థానిక విశ్వాసులు, పెద్దలు, నాయకులు పాల్గొన్నారు. మధ్యమధ్యలో ప్రభువును గురించి కొన్నిమాటలు చెబుతూ ఒకర్నొకరు బలపర్చుకున్నారు. అనుకోని రీతిన అక్కడకు వెళ్లారు మన 'క్రైస్తవనాడు' ఎడిటర్ దంపతులు. ప్రభువును గురించి కొన్నిమాటలు చెప్పమని పాస్టర్ షాలేమ్ ఇశ్రాయేల్ కోరగా బ్రదర్ వైకెయార్ ప్రభువును గురించి వారితో పంచుకున్నారు.



కార్యక్రమాన్ని వీడియోలో బంధిస్తున్న పాస్టర్ షాలేమ్ ఇశ్రాయేల్






# 'క్రైస్తవనాడు' ఆధిక్యతల్లో కొన్ని...

❖ ఎవరైనా ఎంతటివారైనా తండ్రియైన దేవుని, యేసుక్రీస్తుని విమర్శిస్తే తక్షణం స్పందిస్తాం. వారికి తగు జవాబిస్తూ... మిగితా వారిని జాగరూకులను గావిస్తాం.

❖ మమ్మల్ని ఎవరేం అనుకున్నా... కించపరిచేట్లు ప్రవర్తించినా వారిని ప్రేమిస్తాం. ఇంటికొస్తే ఆదరిస్తాం.

❖ ధన సంపాదనయందు ఆపేక్షలో చచ్చినవారమై.. దైవవాక్యసంపాదనలో ఆసక్తి కలిగున్నవారం. అందులోనే జీవిస్తున్నవారం. ఈ విషయంలో ఎవరైనా, ఎప్పుడైనా వచ్చి చూడుడి అనగలం. అలాగే మా రాతలెట్టివో మా జీవితాలు అట్టివే.

❖ లేఖనాలకు వ్యతిరేకంగా ఎవరు బోధించినా.. వారెంతటివారైనా ఖాతరు చెయ్యని స్వభావం క్రైస్తవనాడు సొంతం.

❖ గోడమీద పిల్లి వాటంగా 'క్రీస్తుని' అగుపర్చని పేరుతో గాక, పేరులోనే క్రైస్తవ పేపరని తెలుపుతుంది. తద్వారా క్రీస్తుని లోకానికి ప్రస్ఫుటంగా కనబరుస్తుంది.

❖ దేవునిలో జంకు బొంకుల్లేని స్థితి. దేవుని ప్రేమ, క్రీస్తు కృప పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసం మరియు వాక్యాసక్తిగల పాఠక కుటుంబాల ఆదరణే క్రైస్తవనాడు ఘనతకు కారణం.

❖ సహోదరులు ఇచ్చిందాన్ని కూడా 'క్రైస్తవనాడు' విస్తరించుటకు అవసరమయ్యే ప్రతీది కూర్చేందుకు మాత్రమే వాడతాం.

❖ బైబిలు పక్షాన నిలబడి ఘన వివరణలు ఇచ్చే సత్తా / దమ్మున్న పేపరు.

❖ బైబిలు చెప్పినట్లే.. దైవ నిగూఢాంశాలేగాక ఇతర అంశాలను తెలుపుతూ పాఠకులను బలపరుస్తుంది.



# పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

**పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

# దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం

దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం అనగా అద్వితీయ సత్య దేవుని గూర్చిన అనుభవ జ్ఞానము. ఇట్టి దేవుని గూర్చిన జ్ఞానము మాత్రమే మానవ సమాజాన్ని సంపూర్ణముగా మార్చి వేయగలదు. ఇట్టి దేవునితో సహవాసము ఒక వ్యక్తి జీవితాన్ని రూపాంతరపర్చగలదు అనుట నిస్సందేహం.

ఒక సామెత : **'ఆరు నెలలు సహవాసము చేస్తే వారు వీరు అవుతారట'.** అట్లే ఒక వ్యక్తి దేవునితో సహవాసము కలిగి జీవించినట్లయితే దైవత్వాన్ని ఆపాదించుకొనగలడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములు లేనివాడు దేవుడని; అలాంటి వ్యక్తియే పూర్ణ పురుషుడని గ్రహించుచున్నాము. పాపరహితుడైన దేవాది దేవునితో సరియైన సంబంధ బాంధవ్యములోనికి ఒక వ్యక్తి వచ్చినప్పుడు ఆ జీవితం ఎంతో ధన్యమవుతుంది. ఇట్టి దేవునితో అతి సన్నిహిత సంబంధ బాంధవ్యము మానవుని ఒక ఉన్నత స్థాయికి హెచ్చింపజేస్తుంది.

ఈనాడు సమాజాన్ని పాపము ఎంతగా నాశనము చేయుచున్నదో గ్రహించుచున్నాము. మానవుని అంతరంగములో దాగియున్న, పాప స్వభావము ఎంత శక్తివంతముగా పని చేయుచున్నదో మనము గమనించుచున్నాము. అరాచకము, అక్రమము మరియు అవినీతి మానవత్వపు విలువలను సర్వనాశనము చేయుచున్నవి. ఈ హేతువు చేత సమాజములో అశాంతి, అసమాధానము దినదినము ఊహకు అందని రీతిలో అధికమౌచున్నవి.

ఈనాడు మన సమాజములో నైతిక విలువలను గ్రహించలేని అంధత్వములో జీవించుచున్నది. ఒక వ్యక్తి జీవిత పరిస్థితులలో అలసి, నిరాశ, నిస్పృహలో కృంగిపోయి జీవితాన్ని అంతము చేసుకొనే విషాద పరిస్థితులు కోకొల్లలు. ఇట్టి దేవుని గూర్చిన అవగాహనలేని ఈ తరం ఎంతటి భయానక పరిస్థితులలో ఉన్నదో గ్రహించుచున్నాము. ఇట్టి దారుణ పరిస్థితులకు గల ఏకైక కారణము 'మానవ అంతరంగములో దాగి ఉన్న పాపమే'. పాపముచేసిన మానవుడు, దేవుడు నిర్దేశించిన (నిర్ణయించిన) మహిమను కోల్పోవుచున్నాడు. కావున దేవుని మహిమను కోల్పోవునట్లు చేయు ప్రతీదీ పాపమే.

1. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పతనమయిపోయిన మానవత్వాన్ని పునరుద్ధరించి ఒక ఉన్నత స్థాయికి హెచ్చించుచున్నది. మానవునికి మంచి, చెడు, విచక్షణ జ్ఞానము ఉన్నప్పటికిని, మంచి చేయాలని ఆశ ఉన్నప్పటికిని చేయలేక, చేయరాని కీడును చేస్తూ సమాజాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.

యూదుడైన పౌలు ఆనాటి కాలములో ఒక మహా పండితుడు. దేవుని ధర్మశాస్త్రాన్ని ఎరిగినవాడు, బోధింప సామర్థ్యము కలిగినవాడు; ఆనాటి సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానము కలిగినవాడు; అయినప్పటికిని **"అయ్యో! నేను ఎంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?"** అని విలపించినాడు. దానికి గల కారణము తన శరీర అవయవములలో ఉన్న పాపనియమమే అని దైవ ప్రత్యక్షత ద్వారా గ్రహించినాడు.

2. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** "క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ నియమము ద్వారా" మానవుని అంతరంగములో దాగియున్న భయంకరమైన పాప నియమము నుండి విడుదల చేసి దైవ స్వభావములో పాలిభాగస్తులనుగా చేయుచున్నది. దేవునికి మానవునికి గల అడ్డుగోడలను నిర్మూలము చేసి సమైక్యతను కలుగజేయుచున్నది. మానవుని దైవస్వరూపములో పాలివానిని చేయుచున్నది.

3. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంతరంగములో నిజమయిన ఆనంద, సమాధానములను కలుగజేసి, సమాజములో దీవెనకరమైన జీవన విధానాన్ని ఉత్పత్తి చేయుచున్నది.

4. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంధకారమయమైన అజ్ఞానములో నుండి విడిపించి వెలుగు మయమైన జ్ఞానోదయములోనికి నడిపించుచున్నది.

5. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని మూర్ఖత్వములో నుండి విడుదల చేయుచున్నది.

6. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంతరంగములో పశ్చాత్తాపాన్ని కలుగజేసి దైవచిత్తానుసార మైన దు:ఖము ద్వారా రక్షణార్థమైన మారుమనస్సు పుట్టించి, సన్మార్గమునకు నడిపించుచున్నది.

7. **దేవుని గూర్చిన అనుభవ జానమే** సర్వమానవ సమైక్యతను గూర్చిన అనుభవ జ్ఞానములోనికి నడిపించే ఏకైక మార్గము.



బిషప్.ఎం.ఎ.పాల్

8. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** అస్థిరమైన లోకములో జీవిస్తున్న మానవునికి సమృద్ధి జీవముతో కూడిన స్థిరమైన జీవనశైలి అనుగ్రహించుచున్నది.

9. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పాపము ద్వారా వచ్చు బానిసత్వములో నుండి విడుదల చేసి నిజమైన ఆత్మీయ స్వాతంత్ర్యాన్ని అనుగ్రహించుచున్నది.

10. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పతనమయిన స్థితిలోనుండి విడిపించి దైవ సమానమైన పరిపూర్ణతలోనికి ఎదిగించుచున్నది.

11. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవత్వపు 'నిత్య విలువలను' గ్రహింపచేయగల సామర్థ్యమును కలుగజేయును.

12. దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం వలన దైవశక్తి విడుదలై పాపపంకిలమైన మానవునికి విజయవంతమైన, ఫలభరితమైన, శాశ్వతమైన, పరసంబంధమైన జీవన విధానమును అనుగ్రహించును.

దేవుని మహిమ నిమిత్తమై తాను నిర్మించబడియున్నాననే అవగాహన కలిగినప్పుడు మానవుడు ఈ సమాజానికి ఎంతో క్షేమాభివృద్ధిని కలుగజేయగలడు. మానవత్వపు విలువలను గ్రహింపజేసి దైవత్వములోనికి నడిపించగల సామర్థ్యము **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మాత్రమే కలుగజేయగలదు.

**"దేవుని (దైవత్వము) సర్వ సంపూర్ణత క్రీస్తులో ప్రత్యక్షపరచబడినది"** అని మన భారతదేశ ప్రథమ అధ్యక్షులైన డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

సర్వమానవ పాప పరిహారము నిమిత్తము యేసుక్రీస్తు తన రక్తాన్ని చిందించి, మరణించి, పునరుత్థానుడై లేచి జీవించుచున్నాడు. ఆయన మాత్రమే మానవునికి దైవత్వాన్ని అనుగ్రహించినాడు. ఒక వ్యక్తి దైవత్వాన్ని గుర్తించగలిగినట్లయితే దేవునికి మానవునికి గల అతి శ్రేష్టమైన సంబంధాలను గుర్తించి శాంతి సమాధానము కలిగి జీవించగలడు. పాపము మానవుని దేవునితో గల సహవాసము నుండి వేరు చేయుచున్నది. అయితే దైవజ్ఞానము మానవునికి – మానవునికి, దేవునికి – మానవునికి గల సంబంధాన్ని స్థిరపరచుచున్నది. కులతత్వాన్ని, మతతత్వాన్ని, ప్రాంతీయ తత్వాన్ని, జాతి విబేధాలను ఛేదించి శాంతి సమాధానాలు అనుగ్రహించి ఏకైక కుటుంబముగా దేవుని కుటుంబముతో పాలిభాగస్తులనుగా చేయగల సామర్థ్యము **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానములోనే** యిమిడియున్నది. "ఘనతనొందియుండియు బుద్ధిహీనులైనవారు నశించిన జంతువులను పోలియున్నారు". బుద్ధిహీనత మానవత్వాన్ని దైవత్వములోనికి అడుగిడనీయకుండ ఆటంకపరచుచున్నది మనము గ్రహించుచున్నాము.

మానవునితో సహవాసము అతిభయంకరమైన క్రూర మృగముల మీద ఎంతో ప్రభావం చూపగలిగితే; ఇక **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** ద్వారా కలుగు దైవసహవాసము మానవ సమాజాన్ని ఇంకెంతగా ప్రభావితము చేయగలదో గమనించండి.

**"దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండ నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను." 2 కొరింథి 4:4**

అయితే **"మనము చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మనలను పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశ"**మై యున్నాము. మనము దేవుని సంతానమే; దేవుడే మన తండ్రి. సమస్త మానవాళి ఒకే కుటుంబము; మనమందరము సహోదరులము అని గ్రహింపజేయగల ఏకైక మార్గమే **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం.**

ప్రకృతి సంబంధమైన జ్ఞానము యిహలోక సంబంధమైన నదియు, దయ్యముల జ్ఞానమునై యున్నది. ఈ జ్ఞానము మానవునికి అంధత్వము కలుగజేయుచున్నది. ఇది సత్యమును గ్రహింపనియ్యదు సరికదా! సత్యమును ఎదిరింపజేయుచు నిత్యమరణానికి నడిపించుచున్నది. అయితే దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం యధార్థమైనదై చీకటిలో నుండి, అసత్యములో నుండి, మరణములో నుండి మానవులను విడిపించి వెలుగు మయమైన, సత్యమయమైన, జీవమయమైన సర్వసత్యములోనికి నడిపించుచున్నది. మన పూర్వీకుల హృదయాక్రందన ఇదియే అని గ్రంథములు తెలియజేయుచున్నవి.

అనాది కాలము నుండి మానవుడు దేవుని కొరకు వెతుకులాడుచునే ఉన్నాడు. అయితే **రక్తము చిందిస్తేనే కాని పాపక్షమాపణ పొందలేము** అను నిర్ధారణకు వచ్చి పాపపరిహారార్థమై బలులు అర్పిస్తూ ఉన్నాడు. వేలకొలది జంతువుల బలులచే చిందింపబడిన రక్తము ద్వారా మానవజాతికి విమోచన నేటికీ కలుగలేదు. పక్షులయొక్కయు, జంతువులయొక్కయు రక్తము పాపక్షమాపణ కలుగజేయలేదు. **"అయితే దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"** యోహాను 3:16

కార్ల్‌మార్క్స్ ఒక విశిష్టమైన సంగతి చెప్పాడు. "Christianity, especially in the Protestant form is an ideal religion to remake the characters destroyed by sin." క్రైస్తవ్యం (ప్రత్యేకంగా ప్రొటెస్టంటు క్రైస్తవ్యం) పాపం చేత చెడిపోయిన మనిషి యొక్క ప్రవర్తనను సరిచేయగలిగిన ఆచరణబద్ధమైన మతం.

మానవుడు దేవునికి విరోధముగా పాపము చేయుచూ దైవత్వాన్ని ప్రత్యక్ష పరచలేక దానికి భిన్నముగా రాక్షసత్వాన్ని ప్రత్యక్షపరుస్తున్నాడు. దేవుడు తన దైవత్వాన్ని లోకమునకు ప్రత్యక్షపరుచుటకు, పతనమయిన మానవత్వాన్ని తిరిగి పునరుద్ధరించుటకు, ఆక్షేపించుటకు అవకాశములేని విధముగా ఈ లోకములో ప్రత్యక్షమయ్యాడు. దైవభక్తిని గూర్చిన మర్మమేదనగా – **దేవుడే సశరీరుడుగా ప్రత్యక్షుడాయెను, ఆత్మ విషయమై నీతిపరుడని తీర్పునొందెను, రక్షకుడని జనముల మధ్య ప్రకటింపబడెను; లోకమునందు నమ్మబడెను, ఆరోహణుడై తేజోమయుడయ్యెను.**

నేటి దినాలలో మతము పేరిట మారణహోమం సృష్టించే మత ఛాందస్సులు అనేకమంది ప్రపంచ వ్యాప్తంగా భయానకమైన పరిస్థితులను కలుగజేస్తున్నారు. ఒక విధముగా మతము మానవునికి – మానవునికి మధ్య బలమైన గోడలను నిర్మించి, విషపూరితమైన ద్వేషాన్ని రగిలించుచున్నది. దైవత్వపు అనుభూతిని పొందలేక, మానవత్వపు విలువలును మరచి, సాటిమానవుని సహోదరునిగా గుర్తించలేక శత్రుభావనతో జీవించే వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసి మార్చగల గొప్ప శక్తి **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం**లోనే ఉద్భవించే (అగాపే) ప్రేమ, మతము, మానవాతీతమైన దైవిక త్యాగపూరిత ప్రేమ, మతము, మానవ జ్ఞానము సమాజానికి ఇట్టి ప్రేమను అందించుటలో పూర్తిగా విఫలమైనది.

**యేసుక్రీస్తు** సిలువలో ప్రత్యక్షపరచిన త్యాగపూరితమైన ప్రేమద్వారా నేటికీ కోట్లాది హృదయాలను జయించి, మానవ జీవితాలకు నిజమైన శాంతి సమాధానాలను అనుగ్రహించుచున్నాడు. యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా స్వీకరించే ప్రతివ్యక్తి జీవితంలో ఈ దేవుని ప్రేమ ప్రత్యక్షపరచబడుచున్నది.

నేటి దినాలలో కోట్లాది మంది ప్రజల హృదయాలలో నుండి పెల్లుబికివచ్చే కొన్ని ప్రాముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఇవే :

1) అదృశ్యుడైన దేవుడు ఎవరు?

జ) సశరీరుడుగా ప్రత్యక్షమైన యేసుక్రీస్తే.

2) దేవుని నివాసస్థలము ఎక్కడ?

జ) పరిశుద్ధపరచబడిన మానవ అంతరంగం.


3) మానవుడు దేవుని దృష్టిలో నీతిమంతుడుగా జీవించగడా?

జ) యేసుక్రీస్తు మరణం, ఆయన చిందించిన రక్తం, మానవుని పాపమునుండి మరియు పాప ఫలితము నుండి విడుదల చేసి నీతిమంతునిగా చేయుచున్నది.

4) మానవుడు మరణించిన తరువాత జీవించగలడా?

జ) మానవ చరిత్రలో ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలిగేవారు ఎవ్వరూ లేరు. కారణం మరణం అందరిపై ప్రభుత్వం చేస్తుంది. **యేసుక్రీస్తు పునరుత్థానమే** దీనికి జవాబు.

యేసుక్రీస్తు నిన్న నేడు ఏకరీతిగా ఉన్నవాడు. మరణపుముల్లును విరిచినవాడు; సమాధిని ఖాళీ చేసినవాడు; మానవునికి మోక్షరాజ్యం (స్వర్గం) ప్రసాదించగలిగినవాడు. ఆయన సర్వశక్తుడు, సకలము చేయగలవాడు. ఆయనలో జీవించువారు మరణముపై పూర్తి అధికారము పొందుతారు.




స్నేహితులారా! 'నేను' అనే 'అహం' దేవునికి – మానవునికి, మానవునికి – మానవునికి మధ్యగల సత్సంబంధాలను క్షీణింపజేస్తుంది. కావున 'అహం' విషయంలో జాగ్రత్తపడదాం. ప్రియమైన సోదర సోదరీమణులారా! రండి, త్వరపడండి.

1) దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం ద్వారా మన సమాజంలోని దుష్టత్వమును రూపుమాపుదాం.

2) దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం ద్వారా మన సమాజంలోని సకల పరిస్థితులలో మార్పును తీసుకొద్దాం.

3) ఈ సత్యాన్ని మన సమాజానికి చూపిద్దాం, నేర్పిద్దాం, అందరికి తెలియజేద్దాం. ఈ సత్యం మాత్రమే సకల బంధకాలలో నుండి ప్రజలను విడుదల చేస్తుంది.

Let us build a better society so that our future generations may live in peace & Harmony.

మన భావితరాలు సంపూర్ణ ఆనందముతోను, నిత్యము సుఖముతోను శాంతి సమాధానాలతో నివసించులాగున దైవికసమాజాన్ని నిర్మించుటలో సర్వశక్తిగల దేవుడు, సత్య స్వరూపియగు దేవుడు ఈ పత్రికను చదివి, ప్రతిస్పందించు వారికి మరియు మనకందరికి దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం కలుగజేయాలని నా ఆకాంక్ష, నా ప్రార్థన.

# ప్రేమ రాహిత్యము

పరిశుద్ధ గ్రంథములోని ఉపదేశ సారమంతయు ఒక్క మాటలో చెప్పాలంటే అది ప్రేమయే. ప్రేమకు నిర్వచనము దేవుడే. దేవుడు ప్రేమాస్వరూపి. ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు.

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." - యోహాను 3:16**

సిలువలో చాపబడిన ప్రభువు హస్తాలు గమనిస్తే ఆయన ప్రేమ వ్యక్తమవుతుంది. మనలను ఎంతగా ప్రేమించాడంటే మన రక్షణ కొరకు తన ప్రాణము నర్పించాడు. ప్రేమ మరణమంత బలమైనది. సిలువలోని నిలువు కర్ర పరమందున్న తండ్రియైన దేవునికి భూమి మీదున్న నీకున్న బంధమును; అడ్డకర్ర నీకును తోటి విశ్వాసికిని మధ్య బంధమును సూచిస్తుంది.

**"మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమయున్నది."**

**- 1యోహాను 4:10**

మనము యేసు ప్రభువు బిడ్డలముగా తోటి విశ్వాసులను ప్రేమించాలి. కుటుంబములోని ప్రతి వ్యక్తిని ప్రేమించాలి. నీ ఇరుగు పొరుగు వారిని ప్రేమించి వారికి ప్రభువు ప్రేమను తెలియజేయాలి. రక్షణ సువార్త అందించాలి. ప్రభువు మనల్ని ప్రేమించినట్లే మనము ఒకరినొకరు ప్రేమించాలి. నీలో ఉన్న ప్రేమనుబట్టి నీ భక్తి జీవితము తెలిసిపోతుంది. నీలో ప్రేమ లేకుంటే నీ భక్తి నిష్ప్రయోజనము. అందుకే పరిశుద్ధాత్మద్వారా మా హృదయము ప్రేమతో నింపుమని ప్రార్థించాలి.

**"ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము: ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది; ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును. దేవుడు ప్రేమాస్వరూపి, ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు."**

**- 1యోహాను 4:7,8**

పరిశుద్ధ గ్రంథములో ఒక అధ్యాయమంతా ప్రేమను గూర్చి వివరించబడింది. అపొ.పౌలు కొరింథీ సంఘమునకు లేఖ వ్రాస్తూ - మీరు ప్రేమ కలిగి యుండుటకు ప్రయాసపడాలి అంటూ ప్రేమను గూర్చి వివరిస్తాడు.

**"మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసముగలవాడనైనను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను. బీదలపోషణకొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమ లేని వాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు. ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచిపోవును; జ్ఞానమైనను నిరర్థకమగును; కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే."**

**- 1 కొరింథీ 13:1 నుండి 8,13**

పూర్వము హింసకుడను, దూషకుడను, హానికరుడనైన నన్ను తన పరిచర్యకు నియమించి, నమ్మకమైన వానిగా దేవుడు ఎన్నుకొన్నాడంటే అది ప్రభువు యొక్క ప్రేమయే. సంఘమును హింసించిన నన్ను సంఘము స్థాపించడానికి వాడుకున్నాడంటే కేవలము ప్రభువు యొక్క ఉచితమైన కృప, యేసుక్రీస్తు సిలువ ప్రేమయే అని అపొ. పౌలు భక్తుడు తనను గూర్చి సాక్ష్యమిస్తున్నాడు.

ఎవడైనను క్రీస్తు యేసునందున్న యెడల వాడు నూతన సృష్టి. యేసు ప్రభువును రక్షకుడిగా అంగీకరించిన నీవు ప్రేమతో నింపబడాలి. నీవు చేసే ప్రతి కార్యములో ప్రేమ యిమిడి యుండాలి.

**"మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది." - రోమా 5:5**

కొందరు మేము కృపావరముల చేత నింపబడ్డాము అంటారు గాని వారితో ప్రేమ కొంచెమైనా కనబడదు. ఏవో నాలుగు భాషలు మాట్లాడి పరిశుద్ధాత్మతో నింపబడ్డామని భావిస్తారు. వేల కొలది భాషలు మాట్లాడినా నీలో ప్రేమ లేకుంటే వ్యర్థము. ప్రేమ లేకుండ పేరు ప్రఖ్యాతుల కొరకు కొందరు దానధర్మాలు చేస్తారు గాని అట్టివాటి వలన ప్రయోజనముండదు. నీవు చేసే ప్రతి పని దేవుని ప్రేమ, కనికరముతో నిండియుండాలి. నీలో ప్రేమ లేకుంటే పరిశుద్ధాత్మద్వారా నీలో ప్రేమ కుమ్మరింపబడాలని ప్రార్థించాలి. జ్ఞానము, ప్రవచనము, భాషలు నిరర్థకములవుతాయి గాని ప్రేమ శాశ్వత కాలముంటుందని పౌలు భక్తుడంటున్నాడు. ప్రేమ లేకుంటే కుటుంబములలో కలహాలు, మనస్పర్థలు వస్తాయి. సంఘములు చీలిపోతాయి. దేవుని ప్రేమ నీలో ఉంటే నిన్ను నీవు తగ్గించుకొని, ఇతరులను క్షమిస్తూ, సహిస్తూ ఉంటే కుటుంబములలో సంఘములలో శాంతి నెలకొంటుంది.

**"ఉపదేశసారమేదనగా, పవిత్ర హృదయమునుండియు మంచి మనస్సాక్షినుండియు నిష్కపటమైన విశ్వాసమునుండియు కలుగు ప్రేమయే." - 1 తిమోతి 1:5**

కాని ఈ అంత్య దినములలో అనేకులలో ప్రేమ చల్లారిపోతుంది. కుటుంబములలో సంఘములలో ప్రేమ కరవయింది. తోటి విశ్వాసులలో ప్రేమలేదు. పైకి 'ప్రేయిజ్ ద లార్డ్' అంటారు గాని హృదయములో ప్రేమ ఉండదు. వార్తా పత్రికలు, టి.వి.లలో చూస్తే ప్రేమ పేరుతో యౌవనస్థులు ఉన్మాదులుగా మారి తాము ప్రేమించామన్న వారినే గాయపరుస్తు హత్య చేసి నేరస్థులవుతున్నారు. కలుషితమైన ప్రేమ, స్వార్థముతో నిండిన ప్రేమ అది నిజమైన ప్రేమ కాదు.

**"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. ఏలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు ధనాపేక్షులు బింకములాడువారు అహంకారులు దూషకులు తలిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞతలేనివారు అపవిత్రులు అనురాగ రహితులు అతిద్వేషులు అపవాదకులు అజితేంద్రియులు క్రూరులు సజ్జనద్వేషులు ద్రోహులు మూర్ఖులు గర్వాంధులు దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు, పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము."**

**- 2 తిమోతి 3:1 నుండి 5**

"అక్రమము విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును." - మత్తయి 24:12

ప్రేమించామని చెప్పి ప్రాణము తీస్తున్నారు గాని మన ప్రభువు మనలను ప్రేమించి తానే మన కొరకు మరణించాడు. ఎందుకంటె మనము రక్షింపబడి నిత్యజీవమునకు వారసులం కావాలని. ఆయన ప్రేమలో ఏ స్వార్థము లేదు. చివరి రక్తపు బొట్టు వరకు మన కొరకు చిందించాడు. పవిత్రమైన ప్రేమ కలిగి యుండాలి. అంత్య దినములు, అపాయకరమైన రోజులలో ఉన్నాము. బయటకు వెళ్తే తిరిగి క్షేమముగా ఇల్లు చేరుతామనే నమ్మకము లేదు. స్వార్థప్రియులు, ధనాపేక్ష గలవారు ఎక్కువై పోయారు. దేవుని సేవ అంటారు గాని నశించిపోయే ఆత్మల మీదున్న భారము కన్నా ధనము మీదే వారి దృష్టి నిలుపుతారు. క్రూరత్వము పెరిగిపోయింది. అనురాగరహితులుగా మారి నేరములకు పాల్పడుతున్నారు. కుమారుడు తండ్రిని, భర్త భార్యను చంపుకుంటున్నారు. చాలా మంది దేవుని కంటే సుఖానుభవమును ఎక్కువగా ప్రేమిస్తున్నారు. అక్రమము విస్తరించిపోతుంది. వీటన్నిటికి ప్రేమ రాహిత్యమే కారణము అందుకే దేవుని ప్రేమను లోకమునకు చాటించాలి. దేవుని ప్రేమతో నింపబడాలి. ధర్మశాస్త్రములోని ఆజ్ఞలలో ముఖ్యమైనవి దేవుని ప్రేమించాలి, నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించాలి.

**"నీవు నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమించవలెననునది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది." -మార్కు 12:30,31**

**"ఒకడు తన్ను వలె తన పొరుగువాని ప్రేమించుటయు సర్వాంగ హోమములన్నిటి కంటెను బలులకంటెను అధికమని ఆయనతో చెప్పెను." - మార్కు 12:33**

**"మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను." - యోహాను 13:34**

నీ పొరుగువారిని ప్రేమించడము బలుల కంటే సర్వాంగ హోమముల కంటే శ్రేష్ఠమని ప్రభువు సెలవిస్తున్నాడు. నేను మిమ్మును ప్రేమించినట్లే మీరును ఒకరినొకరు ప్రేమించుకోవాలనే ఆజ్ఞ యిస్తున్నాడు. క్రీస్తుయేసుకు కలిగిన మనస్సు కలిగియున్నప్పుడే ఇతరులను ప్రేమించగలవు. నీ ద్వారా ఇతరులు ప్రేమ, ఆదరణ పొందాలి. నీలో దేవుని ప్రేమ చూడాలి. ఎల్లప్పుడు విశ్వాసిగా ప్రేమ కలిగి యుండుటకు ప్రయాసపడాలి. వారి కొరకు ప్రార్థించాలి. ప్రభువు సిలువలో వ్రేలాడుతు తనను హింసించే వారికొరకు ప్రార్థించాడు. తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని ప్రార్థించాడు.

**"మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును ఆలాగు చేయుచున్నారు గదా."**

**-మత్తయి 5:46**

మిమ్మును ప్రేమించే వారినే ప్రేమిస్తే లాభమేమి? నిన్ను ద్వేషించే వారిని ప్రేమించడమే పరిశుద్ధాత్మశక్తి. నీవు కోపము, పగ, వ్యసనమును హృదయములో పెట్టుకుంటే అవి నీ దేహమును పాడుచేస్తాయి గనుక పవిత్రమైన దేవుని ప్రేమతో నింపబడాలి. అందరిని క్షమించాలి. అందరిని ప్రేమించాలి. మన పరలోకపు తండ్రి పరిపూర్ణుడు. మనము కూడా పరిపూర్ణులుగా ఎదగాలి.

**"మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా ప్రేమయందు వేరుపారి స్థిరపడి..." -ఎఫెసీ 3:18**

**"నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డవారిమీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతియంతుమీదను, అనీతిమంతు మీదను వర్షము కురిపించుచున్నాడు." -మత్తయి 5:44,45**

ప్రేమించాలని చెప్పి తెలివిలేకుండా ఎవరిని బడితే వారిని ప్రేమించి మోసపోకండి. నీవు ప్రేమించడము దైవజ్ఞానముతో కూడి యుండాలి. ప్రతి అడుగు విచ క్షణతో వేయాలి. వివేచన వరము పొందాలి. సేవకు లందరూ మంచి వారని నమ్మి మోసపోయిన వా రనేకులున్నారు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, హైద్రాబాద్

తెల్లవస్త్రాలు వేసుకున్న వ్యక్తిని సేవకుడని నమ్మి ఇంట్లో ఆశ్రయ మిస్తే అతడు వారి కుమార్తె మీద దాడి చేశాడు. అప్పుడు అతడు సేవకుడు కాదు రాక్షసుడని గ్రహించి ఇంట్లో నుండి తరిమివేశారట. మరియొక స్త్రీ భర్త చనిపోయాడు, భర్త రిటైర్మెంట్ బెనిఫిట్ రాగానే డబ్బంతా బ్యాంక్‌లో పెట్టుకుంది. ఒక సేవకుడు ఆమె దగ్గరకు వచ్చి మందిరము కడతాను, ఆర్థిక సహాయం చేయమంటే ఆ పిచ్చి తల్లి అతనిని నమ్మి ఖాళీ చెక్ మీద సంతకము పెట్టిందట. అతడు ఆమె అకౌంట్‌లో ఉన్న డబ్బంతా డ్రా చేసేసుకున్నాడు. ఎంత మోసముతో నిండిన లోకము! అందుకే మూర్ఖులైన వక్రజనము మధ్య జీవవాక్యము పట్టుకొని జ్యోతులవలె ప్రకాశించాలి. తెలివిలేని సుద్దమొద్దులుగా ఉండకుండ ప్రతిది వివేచించి గ్రహించడము నేర్చుకోవాలి. అందుకే అపొ.పౌలు ఫిలిప్పీ సంఘమునకు వ్రాస్తూ - **"మీ ప్రేమ తెలివితోను, సకలవిధములైన అనుభవజ్ఞానముతోను కూడినదై అంతకంతకు అభివృద్ధిపొందవలెను." - ఫిలిప్పీ 1:11**

దేవుడు అంటే ప్రేమకు నిర్వచనము. నీవు దేవుని ప్రేమిస్తున్నానని నీ తోటి సహోదరులను ప్రేమించకుంటే నీలో దేవుని ప్రేమ ఎక్కడుంది? దేవుని ప్రేమించేవారు తోటి సహోదరులను కూడా ప్రేమించాలి. ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు. దేవుని సేమించేవారి హృదయము అణువు అణువున ప్రేమతో నిండియుండాలి.

**"ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము. ఎవడైనను నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించినయెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడ ప్రేమింపవలె నను ఆజ్ఞను**

• బైబిలు కాలేజీల్లో ఇస్తున్న డిగ్రీలు, డాక్టరేట్లు ఎంతవరకు ఉపయోగం?!
• తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా గుర్తింపబడుతున్న ఎందరికో ఓ కాలేజీవారు డాక్టరేట్లు ఇచ్చారా?
• అసలు బైబిల్ కాలేజీలు ఇస్తున్న డిగ్రీలకు విలువుంటుందా? ఉంటే అవి ఎలాంటి కాలేజీలై ఉండాలి?

బౌన్సర్ల (బాడీగార్డుల) మధ్య బోధకులు!


తదితర విషయాలపై సంచలనాత్మక వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'లో.

# విశాఖలో సిబిసియన్‌సి వారి 62వ, మహాసభ


రెవ.వి.విజయ్‌కుమార్


రెవ.టి.డి.ఎస్.కుమార్


రెవ.జి.హెరాల్డ్ విలియమ్స్


రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు

**బా**ప్టిస్ట్‌లు అనేక వర్గాలుగా వీడినా.. ఏ వర్గానికి ఆ వర్గం వారు ప్రతియేటా ఎక్కడో ఓ చోట సంవత్సరానికోసారి కూడుకొని సభలు జరుపుట ఆంధ్రప్రదేశ్‌లో చాలామందికి తెలిసిందే! 'సిబిసియన్‌సి'లో బలంగానున్న ఓ వర్గం వారు ఈయేడు విశాఖలో 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్'లో సభను నిర్వహించారు. ఇప్పటికిది 62వ, మహాసభ అని, ఇందు ఆకివీడు ప్రాంతం నుంచి ఇచ్ఛాపురం వరకున్న బాప్టిస్ట్ నాయకులు పాల్గొంటారని నిర్వాహకులు చెబుతున్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే రాయబారులకు ఇక్కడ సభ జరిగినన్ని రోజులు వసతి భోజన సదుపాయా లుంటాయి.

ఈ సభలల్లో సిబిసియన్‌సి లో ఓ వర్గానికి అధ్యక్షులైన రెవ.వింజమూరి విజయకుమార్, నాయకులు జాన్, టి.డి.ఎస్.కుమార్ తదితరులెందరో పాల్గొన్నారు. బాప్టిస్ట్ ఆస్తులను ఎలా కాపాడుకొంటూ భావితరాలను బలపర్చాలన్న దానిపై ప్రసంగించారు. కార్యక్రమంలో స్థానిక కాపరి రెవ.డేవిడ్ విక్టర్ తదితరులు వాక్యాన్ని అందించారు. రాబోవు దినాల్లో బాప్టిస్టులకు మేలు చేయాలన్న వారి ప్రణాళికలు ఎలా నెవవేరనున్నాయో వేచి చూడాల్సిందే!





**1) Sri.V.VIJAYA KUMAR *(President, Bobbili),* 2) Sri.Y.SUBHADRA *(Vice President, Kakinada),* 3) Sri.A.D.K.JOHN *(Secretary CBCNC Tuni),* 4) Sri.H.S.S. PAUL (Reconding Secretary, Srikakulam), 5) Sri.G.HERALD WILLIAMS (Treasurer, Visakhapatnam), 6) Sri.T.D.S.Kumar (Chairman: Trust Association CBCNC, Yelamanchali), 7) Sri.P.Venkateswara Rao( Attorney , Gudlavalleru), 8) Sri.G.NILAM (Secretary: Trust Association: CBCBC, Visakhapatnam), 9) Rev.Dr.A.S.J.D.V. PRASANNA KUMAR (Chairman: Board of Evangelism), 10) Rev.D.G.SWAROOP BABU (Chairman: Board of Christian Training)** వీరితోబాటు ఇతర జిల్లాల నుండి అనేకమంది రాయభారులు తదితర పెద్దలు సభలో పాల్గొన్నారు.


రక్షణ టివి మేనేజింగ్ డైరెక్టర్ బ్రదర్ జక్కుల బెన్‌హర్ కు సన్మానం

# క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్... శాంతి మహోత్సవం

**ఆరిలోవ, విశాఖపట్నం :** స్థానిక 'క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్' 25 సంవత్సరాలు పూర్తికావడంతో సంఘ కాపరి బ్రదర్ ఎం.ఎస్.విజయ్‌కుమార్ శాంతి మహోత్సవం జనవరి 4న నిర్వహించారు. ఈ సభలో ముఖ్య ప్రసంగీకులుగా రెవ.డా॥ఇ.సత్యసువార్తరాజు వచ్చారు. ఈ సభలో స్థానిక కాపర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.


రెవ.డా॥ఇ.సత్యసువార్తరాజు


బ్రదర్ ఎం.ఎస్.విజయ్‌కుమార్





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.